సంపుటి : 5
సంచిక : 6
సెప్టెంబర్: 2005

రచన
ఇంటింటిపత్రిక

పేజీలు : 100
వెల :
రూ. 20/-

ముఖచిత్రం : సిద్ధి వినాయకుడు

చిరునామా:1-9-286/3, విద్యానగర్ (రాంనగర్ గుండు దగ్గర), హైదరాబాద్-500044. ఫోన్:(ఆ):27071500 (ఇ): 27077599
*email : rachanapatrika@hotmail.com, talpasai@rachana.net* *www.rachana.net*

సంపాదకీయం..... 5

## కథలు

అసిధార - వాసిరెడ్డి సీతాదేవి ... 12
చార్మినార్ - ఎల్లక్టాన్ ... 18
కథాపీఠం :: దూరపు కొండలు గరుకు!!??
- కండ్లకుంట శరత్‌చంద్ర ... 23
కళోపాసన - సోమంచి రామం ... 32
కనకాంబరాలు - ఏల్చూరి విజయరాఘవరావు ... 36
విజయం - డా॥ ముక్తేవి భారతి ... 48
రెండు అంతర్లోకాలు - జయంతి పాపారావు ... 51
మొలక - అరుణ నిష్ఠల ... 62
కథాప్రహేళిక :: రాళ్ళెత్తిన కూలీలు
- పాలెపు బుచ్చిరాజు ... 67
అమ్మో!..... నాన్న!! - సుబ్బరాయుడు కలగోట్ల ... 76
కుక్కకాటుకి నక్కదెబ్బ - ఇచ్ఛాపురపు రామచంద్రం ... 81

## సీరియల్ రచనలు

ముత్యాల పందిరి - డా॥ పోరంకి దక్షిణామూర్తి... 54
అమెరికాలక్షేపం - వంగూరి చిట్టెన్ రాజు... 96

## ప్రత్యేక రచన

చలం 'పురూరవ' - ఒక పునఃపరిశీలన
- పి.ఎస్. రావు ... 44

## శీర్షికలు

ఉత్తర రచన ... 6
పజిలింగ్ పజిల్ ... 8
నిర్వహణ : సత్యం మందపాటి
మూడు ప్రశ్నలు - ఒకే సమాధానం ... 11
అమృతవర్షిణి - కె.వి. రమణ ... 34
సాహితీవైద్యం - వసుంధర ... 70
రచనా సమీక్ష ... 92

## విశేష రచన

తెలుగులో తొలి ప్రహసనాలు - దామరాజు లక్ష్మి... 84

## కవితాలంకారికులు

డా॥ సి. నారాయణరెడ్డి ... 46
కిరణ్‌ప్రభ ... 99

## అక్కడక్కడక్కడా

కార్టూన్లు

వచ్చే సంచికలో... విహినమూర్తి కథ : "జ్ఞాతం"

## సలహాదార్లు

కాళీపట్నం రామారావు
కవన శర్మ
అత్తలూరి నరసింహారావు
వసుంధర
కోడూరి శ్రీరామమూర్తి
కేతు విశ్వనాథరెడ్డి
డా. ఎన్. సురేంద్ర
వై. రాంబాబు & శాయి
డా. డి.వి.ఆర్. పూషా





## మార్కెటింగ్

శాండిల్య మార్కెటింగ్
5-4-670, నాంపల్లి స్టేషన్ రోడ్,
హైదరాబాద్-500001
ఫోన్:24614641, 24602491

**సంపాదకుడు**

వై.వి.యస్.ఆర్.యస్.తల్లశాయి

**అసోసియేట్ ఎడిటర్**

'హంసలేఖ'

***The Only Magazine Administered by Writers***


*"కథ నడిచిన దారి వెంట నడుస్తూ, కథలెలా చదవాలో నేర్చుకుంటూ, మంచి కథల్ని గుర్తిస్తూ, తెలుగు కథ చవి చూసిన ఉద్యమ ప్రభావాలను నెమరువేసుకుంటూ, అనువాద సాహిత్యంలోని అనుభూతిని అనుభవిస్తూ, ఒడుదుడుకుల్ని ఓర్చుకుంటూ, పరాకు చిత్తగిస్తున్న పత్రికలకు 'పారాహుషార్' చెబుతూ, మరచిపోయిన మరికొంతమంది మంచి కథకులను మననం చేసుకుంటూ, హాస్యం కనిపించదేవిటా అని ఆశ్చర్యపోతూ, భాషా ప్రయోగాలతో భావ వ్యక్తీకరణ చేస్తూ, మాండలికాల్లో మంది సమస్యల్ని గురించి మాట్లాడుకుంటూ, ఉత్తమ సమాజం కోసం ఉవ్విళ్ళూరుతూ, కథాస్రవంతిలో తియ్యని కొత్తనీళ్ళు త్రాగి తీరిగ్గా తీరాన విశ్రమిద్ధామనుకుంటుండగా.... తళుక్కున ఓ మెరుపు మెరుస్తుంది. తొలి తెలుగు కథ వెండి వెలుగులు గుండెల్లో దోబూచులాడతాయి.... ఆత్మావలోకనం అవసరమనిపించడంతో ప్రయాణం మళ్ళీ ప్రారంభిద్ధామనిపిస్తుంది. ఆ అనుభూతికి అనుబంధంగా...."*

– అంటూ *"తెలుగు కథ వెలుగులు"* అనే మకుటంతో ఓ ఇరవైమంది లబ్ధప్రతిష్టులతో *'తెలుగు కథ'* మీద వ్యాసాలు రాయించి పుస్తకంగా ప్రచురించారు (1995), శ్రీ రాచర్ల మురళీమోహనరావుగారు. 'రచన'లో ఆయన చాలా కథల్నీ, ఇతర రచనలనూ విశ్లేషిస్తూ చాలా సందర్భాల్లో వివరణాత్మక ఉత్తరాలు; వ్యాసాలు రాశారు. ఆయన మంచి చదువరి. కథావిమర్శపట్ల మక్కువ ఎక్కువ. అందుకే అనేక శ్రమలకు ఎదురీది పైన ఉదహరించిన పుస్తకం ప్రచురించారు. రెండు మూడేళ్ళయినా రెండొందల పుస్తకాలు అమ్ముడు పోలేదు. ఆ పరిస్థితిలో ఆ పుస్తకాల్ని 'రచన' రచయితలకు, రచయితలుగా రూపాంతరం చెందుతున్న పాఠకులకు అందించమని కోరారు. ఆ విధంగానైనా ఆ పుస్తకం చేరవలసినవారికి చేరి కొంతలో కొంత సార్థకత పొందగలదని ఆశించారు. ఆయన అభీష్టంమేరకు మేము పంపిన ఆ వ్యాసమాలికను అందుకున్న వారెందరో చాలా ఉపయుక్తమైన పుస్తకం అని శ్లాఘించారు. అవును మరి – అందులో వల్లంపాటి వెంకట సుబ్బయ్య, మధురాంతకం రాజారాం, కోడూరి శ్రీరామమూర్తి, పోరంకి దక్షిణామూర్తి, చలసాని ప్రసాదరావు, కేతు విశ్వనాథరెడ్డి, వసుంధర, వాకాటి పాండురంగరావ్, జ్వాలాముఖి, నిడమర్తి ఉమా రాజేశ్వరరావు, రామమోహనరాయ్‌లాంటి ఉద్దండుల వ్యాసాలున్నాయి కదా! *'అన్నీ బాగున్నాయి కాని.....'* అన్నట్లు కొన్ని వేలు ఖర్చుచేసి చేసిన ప్రయత్నానికి కొన్ని వందలు కూడా తిరిగి రాని పరిస్థితి. ఇందుకు మనల్ని మనమే ఏవగించుకోవాలి – తప్పులేదు!

'ది థర్డ్‌క్లాస్ టికెట్' (రచన: హీతర్ ఉడ్) అనే ఆంగ్ల రచనను శ్రీ పి.ఎస్.రావుగారు పరిచయం చేస్తూ చాలా మంచి వ్యాసం ప్రచురణకు పంపారు. అది చదివి ఎంతగానో సంతసించినా ప్రచురణలో చాలా జాప్యం చేశాము – అసలు పుస్తకం చదివిగానీ, ప్రచురించగూడదనే పట్టుదలతో. ఎన్ని ప్రయత్నాలు చేసినా దొరకలేదు – చివరికి శ్రీ ఆర్.ఎమ్. మోహనరావుగారు బెంగుళూరులోని బ్రిటిష్ లైబ్రరీలో దాన్ని దొరకబుచ్చుకుని మొత్తం పుస్తకం కాపీ చేయించి పంపారు. ఆ పుస్తకం ఆమూలాగ్రం చదవగలగడం ఓ మధురానుభూతి. మన దేశంలో మనం చూడదగ్గ ప్రదేశాలు చూడగలగడం ఓ అరుదైన విషయం. అలాంటి అవకాశం పొందిన ఓ గ్రామస్థుల యాత్రాగాథ ఆ పుస్తకం. ప్రతిఒక్కరూ చదివి భారతయాత్ర – విఘ్నేశ్వరుడు ఆది దంపతులకు ప్రదక్షిణాలు చేసినట్లుగా – చేసిన ఫలితం పొందవచ్చు. ఆ వ్యాసం సెప్టెంబరు, 1994 'రచన'లో ప్రచురితమైంది.

'రచన'కు జీవిత చందాదారుడైన శ్రీ రాచర్ల మురళీమోహనరావుగారు ఇటీవలే రోడ్డు ప్రమాదంలో జీవితం చాలించారు. ఆయన స్మృతికి ఈ సంచికను అంకితం చేస్తూ –

శాయి

**154**

ఆగష్టు నెల "గీతగోవిందం" అసలు విషయం కన్నా రచయిత అనుభవాలను, అనుభూతలనే హెచ్చుగా తెలియబర్చింది.

తెలుగు వలె సంస్కృత భాష కూడ చాలా మధురమైనది. దానికి తగిన రీతిలో జయ దేవులు గీతాలన్నిటికీ జీవం పోశారు. ఇక మిగిలినది – స్వరకల్పన, మంచిగళంతో కూడిన గాత్రం, రఘునాథ పాణిగ్రాహి "గీత గోవిందం" ఎల్.పి. రికార్డు నేను విన్నాను. కొంత విన్నాక, మరి వినలేక ఆపివేశాను. స్వర కల్పన బాగులేక అది "దంపుళ్ళ పాట" వలె అనిపించింది. బంగారానికైనా మెరుగుపెడ్తేనే రాణించుతుంది. అదే "చందన చర్చిత" (పి.సుశీల), "విరహే సావిరహే..." (భాను మతి) "ధీరసమీరే యమునా తీరే" (ఘంట సాల) వగైరాలు ఎన్నిసార్లు విన్నా తనివి తీరదు. జయదేవుని గీతాలకి వీరెటువంటి మార్పులు, చేర్పులు చేయలేదు. పాడేతీరు అలాంటిది మరి.

ఇక జయదేవులు వంగదేశీయు డనటమే. సమంజసమైనది– ఆయన పూరి జగన్నాథ క్షేత్రంలో కొన్నాళ్ళు వుంటే వుండుగాక!

–కావూరు రామారావు, హైదరాబాద్

ఆగష్టు 2005 సంచికలో కె.వి. రమణ గారి 'అమృతవర్షిణి'లో 'ఓర్పు' గురించి చది విన తర్వాత నాక్కలిగిన సందేహాలు మీ ముందుంచుతున్నాను. చిన్నతనంలో 'బుజ్జాయి' లోనో, మరింకేదో బాలల కథల పుస్తకంలోనో చదివిన కథొకటి గుర్తుకు వచ్చింది.

ఒకానొక అరణ్యంలో నివసించే విష సర్ప మొకటి ఆ దారినే వెళుతున్న మునిపుంగవుడిని కాటు వేయ జూస్తుంది. అపుడా ముని తన మహిమతో దానినా ఉద్దేశం నుంచి విరమింప జేసి – "నీవు పూర్వజన్మలో చేసిన అనేక అకృత్యాల వల్ల ఇలా పాముపై జన్మించావు. ఈ జన్మలోనైనా అమాయకులను నిష్కార ణంగా చంపకుండా కాస్తంత పుణ్యం మూట గట్టుకుంటే స్వర్గలోక నివాసమే కాక, భవిష్య త్తులో ఉత్తమ జన్మను పొందగలవు" అని ఉపదేశిస్తాడు. ఆ ముని పుంగవుని మాటలను శిరోధార్యంగా ఆనాటి నుంచి ఆ సర్పరాజం తన దుశ్చేష్టలన్నీ మానివేస్తుంది. కొంతకాలం




తరువాత మరలా అదే దారిన వచ్చిన ఆ మునికి అదే సర్పం, శుష్కించిన దేహంతో, ఒంటినిండా గాయాలతో ఎదురు పడుతుంది. మునిని చూసి దీనంగా విలపిస్తూ, "ఓ ముని శ్రేష్టమా, మీ ఉపదేశం విని మీరు చెప్పిన ధర్మమార్గం అవలంబించిన నాకెంతటి దుర్గతి సంప్రాప్తించిందో చూడు. బాటసారుల రాళ్ళ దెబ్బలు, కర్ర దెబ్బలు భరించలేక ప్రాణం విల విలలాడుతుంది. స్వర్గనివాసమునకూ, ఉత్తమ జన్మప్రాప్తి కొరకు ఇంతకన్న మార్గం లేదా?" అనడుగుతుంది. అపుడా ముని, "ఓయీ సర్పమా, నేను నీవు నీకంటే బలహీనుల మీదకు దండెత్తవద్దని చెప్పిన మాట నిజము. కానీ నిన్ను బుస కొట్టవద్దని నేను చెప్పలేదే..." అంటూ ధర్మ సూక్ష్మాన్ని వివరిస్తాడు.

రమణగారు ఉదహరించినట్లు, సుందర పాండ్య చక్రవర్తి పేర్కొన్నట్లు, తనకన్నా బలహీనుల్ని క్షమతో వదిలివేయడం ప్రాజ్ఞుల లక్షణం కావచ్చుగాక. కానీ ఆ విషయాన్ని ఆ యొక్క బలహీనుల అవగాహనకు తీసుకెళ్ళడం ఎంతో ముఖ్యం కాదా? ఇది నేను అతిశయం తోనూ, ఉన్నత వర్గపు లేక అధికారపు మాత్స ర్యంతోనూ అంటున్న మాట కాదు. అలా ఒకసారి క్షమించి వదిలేస్తే ఆ బలహీనుడే మరోసారి మనకు అపకారం తలపెట్టే అవ కాశం, ఆలోచనా ఇచ్చిన వాళ్ళం కామా? అది మన ఉనికికి శ్రేయస్కరమా?

కామేష్ కలపాల, తిరువనంతపురం

ఆగష్టు 2005 'రచన' చదివాను. ఈ సంచికలో మీరు అందించిన కథల సంఖ్య పధ్నాలుగు. ప్రతినెల ఏడెనిమిది కథలు అంది వ్వటం 'రచనకు, అందుకోవడం మాకు పరి పాటి అయినా ఈ నెల కథలన్నీ ఒకదాన్ని మించి ఒకటి పోటీపడ్డాయి. అన్ని కథలూ ఆణిముత్యాలై అలరించాయి. ముఖ్యంగా 'నేతిగిన్నె' (ఈ కథకు కథాపీఠం అవార్డిచ్చి ఘనంగా మీరు సన్మానించారనుకోండి) 'ఆకా శంలో మల్లెపూలు', 'రాజధర్మం', 'పునర్జన్మ', 'నాయనమ్మ మురుగులు' కథలు తెలుగు కథల తీయదనాన్ని, గొప్పదనాన్ని ధీటుగా చాటాయి. 'రచన' ఒక కథాసంకలనం అని నేనిప్పుడు కొత్తగా, ప్రత్యేకంగా చెప్పాలనుకోవడం బంగా రానికి వన్నె తేవడంలాంటిది.

ఈ మధ్య 'రచన'లో కొంత లోటుకు చోటిస్తున్నారు మీరు. ఒకటి రెండు సంవత్స రాల క్రిందటి 'రచన'లు చూస్తే కనీసం ఆరు, అయిదు కవితలకు తగ్గకుండా ప్రచురించే వారు. రాను రాను ఆ సంఖ్య కాస్త రెండు, మూడు అయ్యింది. ఇప్పుడు ఒక్కోసారి కవి తలు లేకుండానే 'రచన' వెలువడుతోంది. 'రచన' అంటేనే సంపూర్ణ సాహిత్య పత్రిక కదా. 'రచన' మాసపత్రిక కూడా వారపత్రిక అయితే బాగుండేది కదా అని ఆశించే నా వంటి రచనాభిమానులెంతో మంది ఉన్నారు. 'రచన' లో (అప్పుడప్పుడే అయినా) కవితలకు చోటు లేకపోవడం ఎంతటి తీరనిలోటో తెలుసుకోవా లనుకోవడం అనర్హత కాదు కదా. ప్రచురణకు తగిన కవితలు రాకనా? లేక కథల సంఖ్య పెంచినందుకు కవితలకు చోటు పోకనా?

మంచి కథలకు 'రచన' ఎలా వేదికో, మంచి కవితలకు కూడా 'రచన' వేదికే కదా! ఇక ముందు కవితల లోటుకు చోటివ్వరని అభిలషిస్తున్నాను.

అనపర్తి సీతారాము,విశాఖపట్నం

నేను ఉస్మానియా యూనివర్శిటీలో 'చందమామ కథలు – బాలల వ్యక్తిత్వ వికాసం' అనే అంశం మీద పిహెచ్.డి చేస్తు న్నందున, నా పరిశోధన పూర్తి ఫలవంతం కాగలందులకు 'చందమామ' కథలనన్నిటినీ చదవవలసిన అవసరమున్నది. అందువలన 'పాత చందమామ' సంచికలన్నీ సేకరిస్తు న్నాను.

1974సం. నుండి అన్ని 'చందమామ' సంచికలూ నా వద్ద కలవు. అంతకు పూర్వం 'చందమామ' సంచికలు ఎవరివద్దనైనా వుంటే

ఈ క్రింది చిరునామాకు పంపి, నా పరిశోధనకు తోడ్పడగలరని కోరుతున్నాను. పంపడం ఇబ్బందిగా భావించిన వాళ్ళు ఒక చిన్న కార్డు రాసినా లేదూ, నా సెల్ నెంబరుకు ఫోన్ చేసినా మిగతా ఏర్పాట్లు నేను చూసుకోగలను. నా పరిశోధనలో భాగం పంచుకొన్న ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతాబద్ధుడనై ఉంటానని ఈ సందర్భంలో మనవి చేస్తున్నాను.

చిరునామా: 4, మమత కాంప్లెక్స్, సుష్మ థియేటరు ప్రక్కన, వనస్థలి పురం, హైదరాబాద్ – 70. ఫోన్ : 9848204205.

*దాసరి వెంకటరమణ, హైదరాబాద్.*

**జూ**లై నెల 'రచన' మాసపత్రికలో 'కథాపీఠం' శీర్షికలో ప్రచురించిన పొత్తూరి విజయలక్ష్మిగారి రచన 'మా ఇంటి రామాయణం' కథ మహా గొప్పగా వుంది. ఇంకా నేటికీ భార్యలను చులకనగా చూసే దుర్గ మామగారి వంటి మగాళ్ళకు చురక అంటించినట్లుగా వుంది.

ఆధునిక యువతి ఎలా వుండాలని, 'మాదకతమై, ఇళువు సెయ్యమే, పడుతుమే మడమై కొళుతువోమే' – అంటే స్త్రీలను తక్కువ చేసేవి, అవమానపరిచే ఆచారాలను, నమ్మకాలను తగలపెట్టేదాం అని ఇరవైవ శతాబ్దం మొదట్లోనే తమిళంలోని సుప్రసిద్ధ మహాకవి సుబ్రమణ్య భారతియార్ తమ పాటలు, కవితల మూలంగా సమాజాన్ని మేలుకొలిపి ఇచ్చిన సందేశాన్ని దుర్గ పాత్ర ద్వారా మామగారు అత్తగారిని చులకనగా చూసే మూర్ఖత్వాన్ని తగులపెట్టించారు.

హాస్యరసాన్ని చిందులొలికిస్తూ కథ మహా పసందుగా వుంది. కాని నేటి సమాజంలో భార్యాభర్తల మధ్య అసమానతలు లేవు. హెచ్చు తగ్గులు లేవన్న సందేశాత్మకంగా వున్నా సమానతకు తొలిమెట్టు అయిన పిలుపులో సమానత్వాన్ని తీసుకురానేలేదు.... అంత గొప్ప సమతావాది అయిన దుర్గ భర్తను తనెందుకు ఏమండీ అని పిలవాలని మీరని మర్యాదగా చెప్పాలన్న ఆలోచన ఎందుకు రాలేదు... అలా అనడం వల్ల సమానత్వం కాదనే అర్థమే ధ్వనిస్తున్నది. అలా కాకుండా తను భర్తను నువ్వని సంబోధించి, అత్తగారిని అలాగే అనమని మాట మాటకీ మామగారు అత్తగార్ని 'అది, దానికి' అనడం, 'వుసేయ్, ఏమేని పిలవడం మానేసి చక్కగా పేరు పెట్టి పిలవమని చెప్పించి వున్నట్లయితే భార్యాభర్తల మధ్య సమానత్వం వున్నట్లే....!

స్త్రీలు ఎంత విద్యాధికులైనా, ఎన్ని ఉద్యోగాలు చేసి ఊళ్ళేలుతున్నా భర్తలను ఇలా 'మీరు, ఏమండీ', అని అంటున్నంతకాలం భార్య భర్త కంటే తక్కువ దాన్నని అంగీకరించడమే .... ఈ సమానత్వం ప్రాక్టికల్‌గానూ రాలేదు, థియరిటికల్‌గానూ రాలేదు...

ఈ సమానత ఎలా వుందంటే అ, ఆ లు రాకుండా రచనలు చేసినట్లుగాను, ఏబీసీడీలు రాకుండా పిహెచ్.డి చేసి డాక్టరేట్ తీసుకున్నట్లుగానూ వుంది.

ఇది తప్ప మిగిలిన కథంతా స్త్రీలందరూ, ముఖ్యంగా అత్తగార్లందరూ, ఎంతో గర్వపడే రచన చేశారు విజయలక్ష్మిగారు. ఈ పిలుపును ప్రతిఫలించే మరో రచన చెయ్యవలసిందిగా రచయిత్రిని కోరుతున్నాను.

*ఎ. సువర్ణ, బెంగుళూరు.*



# అసిధార

"సరూ! సరూ!"

కూరల మార్కెట్‌లో, బీరకాయలు బేరం చేస్తున్న సరోజ తృళ్ళిపడి, గిర్రున వెనక్కు తిరిగింది.

ఎదురుగా లీల, అదోలా నవ్వుతూ కన్పించింది.

'ఇది వంకరగా నవ్వడం ఎప్పుడు మానేస్తుందో!'

"ఏమిటోయ్ అలా చూస్తున్నావ్? నేను క్రొత్తగా కన్పిస్తున్నానా?"

"నువ్వు మారవుగా, కొత్తగా ఎలా కన్పిస్తావ్?" అన్నాననుకుంది. కాని ఆ మాటలు సరోజ పెదవులు దాటి రాలేదు.

"బాగున్నావా? చాలా రోజులైంది చూసి."

"నాకేం నేను దివ్యంగా ఉన్నాను. నిన్ను చూస్తుంటేనే జాలి వేస్తుంది."

సరోజ ముఖం ఎర్రబడింది.

"ఏమిటే? నువ్వు నన్ను చూసి జాలి పడడం ఏమిటి?" రోషంగా అంది సరోజ.

"సారీ సరూ! నిన్ను బాధపెట్టాలని ఆ మాట అనలేదు. వారం రోజులుగా నీ గురించే ఆలోచిస్తున్నాను."

"ఎందుకో?" సరోజ కంఠంలో వ్యంగ్యం.

లీల గురించి సరోజకు తెలుసు. సరోజకే కాదు లీలతో పరిచయం ఉన్న వాళ్ళందరికీ తెలుసు. ఎదురుగా ఉన్నంత సేపు ఆప్యాయత వలకపోస్తుంది. వీపు తిప్పగానే, పక్కవాళ్ళతో ఏదో ఒక వంకర మాట అనేస్తుంది. అంతేకాదు ఇద్దరు సన్నిహితులను ఎలా దూరం చెయ్యాలో బాగా తెలుసు.

'ట్రిక్కీ ఉమన్' – సరోజ మనసులో కసిగా అనుకుంది.

"వారం రోజుల క్రితం మీ వారిని తాజ్ కృష్ణాలో మరో యువతితో కాఫీ తాగుతుండగా చూశాను."

"అందులో అంత చెయ్యరాని అపరాధం ఏముంది?"

లీల సరోజ ముఖంలోకి చూసింది లోతుగా.

"అంతకుముందు వాళ్ళిద్దర్నీ ఇందిరా పార్కులో చూశాను."

"కావచ్చు" నిర్లిప్తంగా ఉంది సరోజ కంఠస్వరం.

"ఆమె ఎవరో తెలుసా?"

"తెలుసు, శారద" – అతి మామూలుగా అన్నది సరోజ.

కొద్ది క్షణాలు నోరు తెరుచుకొని సరోజను చూస్తుండి పోయింది లీల.

"తెలుసా! తెలియదనుకున్నాలే. అందుకే..."

వాక్యం పూర్తికాకుండానే అక్కడ్నుంచి కదిలి చరచర వెళ్ళిపోతున్న సరోజను కళ్ళు పెద్దవి చేసుకొని చూస్తూ ఉండిపోయింది లీల.

సరోజ బరువెక్కిన గుండెతో ఆటోలో ఇల్లు చేరుకుంది. బాగా చీకటి పడిపోయింది. తలుపులు తెరిచింది. ఇల్లంతా చీకటి. కనీసం బెడ్‌లైట్ కూడా వెయ్యకుండా వెళ్ళినందుకు తనమీద తనకే కోపం వచ్చింది. బిక్కు బిక్కు మంటూ లోపల అడుగు పెట్టింది. తడుముకుంటూ వెళ్ళి స్విచ్ ఆన్ చేసింది. ఒక్కసారిగా వెలుగు గదంతా పరచుకుంది. పుణ్యాన్ని చూసి పాపం పారిపోయినట్టుగా, వెలుగును చూసి చీకటి పారిపోయింది. ఆ చీకటంతా తన గుండెలో దాక్కున్నట్టుగా అన్పించింది సరోజకు.

సరోజ కుర్చీలో కూర్చుని వెనక్కు వాలి కళ్ళు మూసుకుంది. గుండె లోతుల్లోని చీకట్లో తన జీవితాన్ని వెతుక్కోసాగింది.

శేఖర్ భార్య రెండు రోజుల విషజ్వరంతో అకాల మరణం చెందిందని పెళ్ళికి ముందు తనకు చెప్పారు. శేఖర్ మంచి ఉద్యోగంలో ఉన్నాడు. అందుకే తన తండ్రి శేఖర్‌తో తన పెళ్ళి జరిపించాడు. 'అత్త మామల, ఆడబిడ్డల పోరు లేదు. పిల్ల సుఖ పడుతుంది' అన్నది అమ్మ. కాపరానికి వచ్చిన కొత్తలోనే, శేఖర్ మొదటి భార్య మరణాన్ని గురించి రకరకాల వదంతులు విన్నది. మొదట శేఖర్‌తో మాట్లాడాలంటేనే భయంగా ఉండేది. ఆదమర్చి నిద్రపోయేది కాదు. శేఖర్ తనను అపురూపంగా చూసుకొనేవాడు. అందువల్లనే అతడంటే భయం పోయింది. ఎవరో గిట్టని వాళ్ళు పుట్టించిన వదంతులను నమ్మి శేఖర్‌ను అనుమానించినందుకు తనను తనే నిందించుకుంది.

శేఖర్ తన మొదటి భార్య ఫొటో పెద్ద సైజులో, హాల్లో గోడకు తగిలించాడు. శేఖర్, తన పెళ్ళయిన కొత్తలో, ఆమె గురించీ, ఆమె పట్ల తనకు గల ప్రేమను గురించే గంటలు గంటలు విసుగు లేకుండా చెప్పేవాడు. శేఖర్ మనసు ఎంత

వాసిరెడ్డి సీతాదేవి

సున్నితమైందో అర్థం చేసుకోవడానికి తనకు ఎంతోకాలం పట్టలేదు.

అయినా,ఎందుకో చీకటి పడిన తర్వాత ఆ ఇంట్లో వంటరిగా ఉండాలంటే భయం వేస్తుంది. ముఖ్యంగా ఆ ఫోటోకేసి చూడా లంటే భయం. ఏదో నీడ తన వెనక వెనకే తిరుగుతున్నట్టుగా భయం. ఎన్నోసార్లు ఆ విషయం తన భర్తతో చెప్పాలనీ, ఆ ఫోటో



అక్కడ్నుంచి తీసెయ్యమని అడగాలనీ అనుకుంది. కాని ఆ పని చెయ్యలేక పోయింది. ఎందుకని? ఎవరో బుద్ధిలేని వాళ్ళు పుట్టించిన పుకార్లు తను నమ్ముతున్న దని, తన భర్త భావిస్తాడేమోననే భయం.

చిన్నగా కళ్ళు తెరించింది. ఎదురుగా ఫోటో. ఆస్తమా రోగి ఊపిరితిత్తుల్లోకి కళ్ళె చేరి ఉక్కిరి బిక్కిరి చేసినట్టుగా, సరోజ గుండెలోకి దూరిన భయం ఆమెను ఊపిరి పీల్చుకోనివ్వడం లేదు.

తలుపు తడుతున్న శబ్దం. సరోజ చివ్వున లేచింది, పరుగులాంటి నడకతో వెళ్ళి తలుపు తెరిచింది.

ఎదురుగా భర్త. అతడ్ని చూసి తృళ్ళిపడింది. అది తను ఇంతకాలం చూసిన తన భర్త రూపం కాదు. ముఖం ఎఱ్రగా కందగడ్డలా ఉంది. కళ్ళు చింత నిప్పుల్లా ఉన్నాయి. చూపులు బెదురు బెదురుగా ఉన్నాయి. తెల్లటి షర్టు మీద రక్తపు మరకలు.

"ఏ....ఏ.... మైంది?" అతికష్టం మీద గొంతు పెగల్చుకొని అడిగింది.

"అది..... అది ఆత్మహత్య చేసుకుంటా నని బెదిరించింది."

ఆ 'అది' ఎవరో ఆమెకు అర్థం అయింది. ఆ 'అది' కోసమే మొదటి భార్యను చంపాడనే రూమర్సు కూడా ఆమెకు తెలుసు.

"అది తనను పెళ్ళి చేసుకోమని బలవంతం చేస్తోంది. నేను అందుకు ఒప్పుకోలేదు. అందుకే..."

సరోజ విననట్టే మౌనంగా ఉండిపోయింది.

*(మిగతా భాగం పత్రికలో చదవండి)*

## చందాదారులు కండి!
## కొంత సొమ్ము ఆదా చెయ్యండి!

12 సంచికలకు :: రు. 216 మాత్రమే!
(రు. 24 ఆదా!)
24 సంచికలకు :: రు. 408 మాత్రమే!
(రు. 72 ఆదా!)
36 సంచికలకు :: రు. 612 మాత్రమే!
(రు. 108 ఆదా!)
48 సంచికలకు :: రు. 816 మాత్రమే!
(రు. 144 ఆదా!)
60 సంచికలకు :: రు. 1020 మాత్రమే!
(రు. 180 ఆదా!)
100 సంచికలకు :: రు. 1500 మాత్రమే!
(రు. 500 ఆదా!)
జీవిత చందా : రు. 6000 మాత్రమే!

### విదేశీ చందా వివరాలు:

ఎయిర్ మెయిల్ ద్వారా
12 సంచికలకు
**US $ 54 (or) equivalent Ind. Rupees (US $ 18 ఆదా!)**
60 సంచికలకు
**US $ 250 (or) equivalent Ind. Rupees (US $ 110 ఆదా!)**
***జీవిత చందా :*** **US $ 400 (or) equivalent Ind. Rupees**

గమనిక :విదేశీ చందాదారులు తమ చందాను రూపాయలలో కూడా చెల్లించవచ్చును.

## చందా కూపను

(కొత్త / బహుమతి / పొడిగింపు చందా)

పేరు :..........................................................................................
పత్రిక పంపవలసిన
పూర్తి చిరునామా : ...........................................................................
....................................................................................................................
..................................................................................................................
ఫోన్ నెం. : పిన్ ☐☐☐☐☐☐

Sub. Code No. ☐☐☐☐

Amount Rs.................................................................

D.D/Cheque/M.O. No : ......................... Date.................

To be drawn in favour of "**RACHANA**" payable at **HYDERABAD.** For outstation cheques please add Rs. **50/-** (for amounts upto Rs. 1000/-) and Rs.**65/-** (for amounts above Rs. 1000/-) towards Bank collection charges.

Receipt No. :

Date : Siganture

రచన ఇంటింటిపత్రిక

154

1-9-286/3,
విద్యానగర్,
హైదరాబాద్ - 500 044

Your e-mail ID : ....................................................................

దీపావళి సంచికలో ప్రారంభం....





బాల
(1945-1959)
విహంగ వీక్షణ సంపుటి
Abroad:
US $70
(Including packing and forwarding charges by Air Mail)
1311 పేజీల నాలుగు భాగాల సెట్ : వెల. రు. 558/- (పోస్టేజి ఉచితం)
Mode of Payment: M.O. / DD drawn in favour of "Vahini Book Trust"
payable at "Hyderabad" and sent to :
1-9-286/3, Vidyanagar, Hyderabad - 500 044
Ph : 040 - 2707 1500
వాహిని బుక్ ట్రస్ట్

వాహిని బుక్ ట్రస్ట్
1-9-286/3 విద్యానగర్, హైదరాబాద్ 500044

"BALA" Children's Illustrated Monthly












# బాల (1945-1959) విహంగ వీక్షణ సంపుటి

## ఈ బృహత్ సంపుటిలోని కొందరు అక్షర శిల్పులు

**న్యాయపతి రాఘవరావు (బాలన్నయ్య)** **న్యాయపతి కామేశ్వరి (బాలక్కయ్య)**

| | | |
|---|---|---|
| బాపు | మాస్టర్ కుందు | చెరువు ఆంజనేయ శాస్త్రి |
| ముళ్ళపూడి వెంకటరమణ | పింగళి పరశురామయ్య | పిళ్కా సుబ్బారావు |
| ప్రభాకర్ | తెన్నేటి సూరి | తాపీ ధర్మారావు |
| అడపా రామకృష్ణారావు | సాలూరు రాజేశ్వరరావు | గోవిందరాజు రామకృష్ణారావు |
| జనమంచి రామకృష్ణ | ఉత్పల సత్యనారాయణాచార్య | వింజమూరి లక్ష్మీ |
| చింతా దీక్షితులు | మల్లంపల్లి సోమశేఖర శర్మ | గోపరాజు సమరం |
| పేకేటి శివరాం | కొండేపూడి వ్యాఘ్రేశ్వరరావు (స్వామి చిత్రానంద) | పురాణపండ రాధాకృష్ణ |
| శ్రీవాత్సవ | బొడ్డుపల్లి పురుషోత్తము | ఎస్. సదాశివ |
| శ్రీరంగం నారాయణబాబు | నీలంరాజు మురళీధర్ | మసూనా |
| బుజ్జాయి | కె. సభా | వాకాటి పాండురంగరావ్ |
| మంచాళ జగన్నాథరావు | శిష్ట్లా ఉమామహేశ్వరరావ్ | ఎస్. మునిసుందరం |
| నిట్టల శ్రీరామమూర్తి | గిడుతూరి సూర్యం | గోటేటి శ్రీరామారావు |
| నార్ల వెంకటేశ్వరరావు | ఊటుకూరి లక్ష్మీకాన్తమ్మ | నాగభైరవ కోటేశ్వరరావు |
| పన్యాల | సూరిసెట్టి సాంబశివరావ్ బాబ్జీ | వై.ఆర్. గాంధి |
| వెంకట పార్వతీశ కవులు | 'నానా' (వడ్డాది పాపయ్య) | వెల్లటూరి పూర్ణానంద శర్మ |
| బి.వి.ఎస్. రామారావు | సెట్టి ఈశ్వరరావు | బాసాని సుదర్శన రెడ్డి |
| జి. రామకృష్ణారావు | పి. భానుమతీ రామకృష్ణ | శిష్ట్లా జగన్నాథం |
| వేటూరి ప్రభాకర శాస్త్రి | క్రొవ్విడి రామం | యద్దనపూడి సులోచనారాణి |
| కనుపర్తి వరలక్ష్మమ్మ | నండూరి రామమోహనరావు | నల్లా దత్తాత్రేయులు |
| బాలాంత్రపు వెంకటరావు | శ్రీశ్రీ | 'లతిక' |
| గిడుగు వేంకట సీతాపతి | ఆరుద్ర | మునిమాణిక్యం |
| వేలూరి సహజానంద | మహీధర నళినీమోహన్‌రావు | ఎం. శంకర్రావు (బాబి) |
| అవసరాల రామకృష్ణారావు | చామర్తి కనకయ్య | పెద్దాడ రుక్మిణి |
| బాలాంత్రపు రజనీకాంతరావు | | బి.వి. సత్యమూర్తి |

***1311 పేజీల నాలుగు భాగాల సెట్ :: వెల రు. 558/- (పోస్టేజి ఉచితం)***

**Abroad: US $70** *(including packing and forwarding charges by Air Mail)*

**Mode of Payment: M.O./D.D. drawn in favour of "Vahini Book Trust" payable at "Hyderabad" and sent to : 1-9-286/3, Vidyanagar, Hyderabad - 500 044 Ph: 040-2707 1500**

































